క్లుప్తంగా

మొక్కలను సంరక్షించాలి



మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న సీఐ

ధర్మపురి: నాటిన మొక్కలను సంరక్షించాలని ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. వన సంరక్షణలో భాగంగా బుధవారం స్థానిక ఇందిరమ్మ కాలనీలోని పశువైద్య కేంద్రంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఎస్సై ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వృథా నీరు చెరువులోకి మళ్లింపు



శ్రమదానం చేస్తున్న రైతులు

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాల గ్రామ శివారులో వృథాగా పోతున్న నీటిని ఊర చెరువులోకి మళ్లించేందుకు రైతులు బుధవారం శ్రమదానం చేశారు. సూరమ్మ చెరువు నుంచి వచ్చే నీరు చెరువులోకి వెళ్లకుండా వృథాగా పోతున్నాయి. దీంతో రైతులు నీళ్లు చెరువులోకి పోయేలా కాలువ తవ్వి మళ్లించారు. చెరువు నిండితే గ్రామ పరిధిలోని భూములకు నీళ్లందుతాయని రైతులు పేర్కొన్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ధర్మపురి: ఇటీవల ఖమ్మంలో న్యాయవాది ఎండీ జహీర్ అలీపై కొంత మంది వ్యక్తులు దాడి చేసి గాయపర్చడాన్ని నిరసిస్తూ బుధవారం ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బందెల రమేశ్ మాట్లాడుతూ న్యాయవాదులపై పెరుగుతున్న దాడులపై తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్, న్యాయవాదులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



క్రీడాకారులను సన్మానిస్తున్న నాయకులు

రాయికల్: రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పట్టణానికి చెందిన ఐదుగురు పద్మశాలీ క్రీడాకారులు బంగారు పతకాలు సాధించగా, బుధవారం పట్టణంలోని పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో వారికి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జక్కుల చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి తుమ్మ రాజేశం, సేవా సంఘం అధ్యక్షుడు గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి పారిపల్లి నారాయణ, ఉపాధ్యక్షుడు బోగ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టాలి

పెగడపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న కోరారు. మండలంలోని నంచర్లలో బుధవారం పార్టీ జెండావిష్కరణ చేసి పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. అమలు చేసిన సంక్షేమ ఫలాలు ప్రతీ ఇంటికి చేరాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేపట్టిన పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో సురేందర్‌రెడ్డి, తిరుపతియాదవ్, పాల్గొన్నారు.

టీకాలు జాగ్రత్తగా వేయాలి

కొడిమ్యాల: టీకాలు జాగ్రత్తగా వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని బుధవారం తనిఖీ చేశారు. వ్యాక్సిన్ వాయల్ మానిటర్ పరిశీలించి టీకాలు ఇవ్వాలని, పిల్లలను అబ్జర్వేషన్‌లో ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు నరేశ్, పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా సూపర్‌వైజర్ శ్రీనివాస్, మండల సూపర్‌వైజర్ వెంకట నరసమ్మ ఫార్మసిస్ట్ శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల తిప్పలు





చింతకుంటలో యూరియా బస్తాల కోసం పాస్‌బుక్ జిరాక్స్‌లతో నిరీక్షిస్తున్న రైతులు పెగడపల్లిలో యూరియా టోకెన్ల కోసం బారులు తీరిన రైతులు

కథలాపూర్: మండలంలోని చింతకుంట గ్రామంలో రైతులు యూరియా బస్తాల కోసం బుధవారం అష్టకష్టాలు పడ్డారు. యూరియా బస్తాల కోసం రైతులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బారులు తీరారు. 300 యూరియా బస్తాలు మాత్రమే ఉన్నాయని సహకార సంఘం సిబ్బంది తెలపడంతో రైతులు బస్తాలు దక్కించుకోవడానికి ఎగబడ్డారు. ఒక్క పాసు బుక్ జిరాక్స్‌కు రెండు యూరియా బస్తాలు ఇస్తామని సిబ్బంది పేర్కొన్నారు. కొందరికి బస్తాలు అందాయి. బస్తాలు అందని రైతులు నిరాశతో వెనుదిరిగారు. ప్రభుత్వం రైతులకు సరిపడేలా యూరియా బస్తాలు సరఫరా చేయాలని స్థానిక రైతులు డిమాండ్ చేశారు.

పెగడపల్లి: రైతులకు యూరియ కష్టాలు తప్పడం లేదు. ప్రభుత్వం నుంచి అరకొరగా వస్తున్న యూరియా కోసం వందల సంఖ్యలో రైతులు తరలివచ్చి బారులు తీరుతున్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘానికి మంగళవారం రాత్రి 800 యూరియా బస్తాలు వచ్చాయి. దీంతో రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అధికారులు చేసేదేమి లేక ఒక్కో రైతుకు ఒక బస్తా మాత్రమే ఇస్తామనడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై కిరణ్‌కుమార్, ఏవో శ్రీకాంత్ అక్కడకు చేరుకుని ప్రతీ రైతుకు ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేయడానికి టోకెన్లు అందించారు. రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

చాకలి ఐలమ్మకు నివాళి



నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి



కోరుట్లలో నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు

జగిత్యాలరూరల్/జగిత్యాలటౌన్/కోరుట్ల/మెట్‌పల్లి రూరల్/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్/మల్లాపూర్/కథలాపూర్/గొల్లపల్లి/పెగడపల్లి: భూస్వాములపై తిరుగుబాటు చేసిన ధీర వనిత ఐలమ్మ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని మాజీమంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చింతకుంట వద్ద ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చాకలి ఐలమ్మ పోరాట యోధురాలుఅని రజక సంఘం నాయకులు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా ఆమె చిత్రపటాలకు విగ్రహాలకు నాయకులు, రజకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రజాకార్లపై చేసిన పోరాటాన్ని నాయకులు కొనియాడారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మెట్‌పల్లి: విద్యార్థులకు అందించే భోజనం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. పట్టణంలో ఉన్న రెండు జ్యోతి బాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలల్లో మున్సిపల్ కమిషనర్ మోహన్‌తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. కిచెన్, స్టోర్ రూంలతో పాటు తరగతి గదులు, బాత్‌రూంలను పరిశీలించారు. దోమలు, దుర్వాసన వ్యాప్తి చెందకుండా శుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాళ్లు జుబేర్, సంతోషిణిలకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని..నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భవనాల అద్దె బకాయిలు పేరుకపోయాయని వారు ఆర్డీవోకు వివరించగా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతానని ఆయన తెలిపారు.

మానవ అక్రమ రవాణా నిర్మూలించాలి

జగిత్యాల: మానవ అక్రమ రవాణాను నిర్మూలించడం అందరి బాధ్యత అని డీఈవో రాము అన్నారు. డీసీఈబీ కేంద్రంలో ఆర్పీలకు ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఇందులో భాగస్వామ్యం అయినప్పుడే మానవ అక్రమ రవాణా నిర్మూలన అవుతుందని, అందరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కో–ఆర్డినేటర్ సత్యనారాయణ, ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రయ్య, రాజేశ్, మహేశ్ పాల్గొన్నారు.

మల్లాపూర్ ఇన్‌చార్జి ఏపీఎంగా శంకర్

మల్లాపూర్: మండల ఐకేపీ ఇన్‌చార్జీ ఏపీఎంగా శంకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కాగా గత నెలలో నిర్మల్ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన రమేశ్ మల్లాపూర్ ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన 40 రోజుల్లోనే మళ్లీ నిర్మల్ జిల్లాకే బదిలీపై వెళ్లారు. ఐకేపీ సీసీలు, సిబ్బంది మండల సమాఖ్య సభ్యులు ఏపీఎంకు అభినందనలు తెలిపారు.

పిడుగు పడి ఇంటి పైకప్పు ధ్వంసం

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్‌లో బుధవారం సాయంత్రం పిడుగు పడటంతో చిలివేరి గంగనర్సయ్య ఇంటి పైకప్పు ప్రహరీ పాక్షికంగా ధ్వంసమైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

విద్యార్థికి అభినందన

జగిత్యాల: ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2020–22లో సీఈసీ చదువుకున్న పూర్వ విద్యార్థి రాజేశ్ ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి సీపీగెట్‌లో ఎంఏ పొలిటికల్ సైన్స్‌లో 28వ ర్యాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా ఎస్‌కేఎన్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణం విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకుడు శ్రీనివాస్, రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

జగిత్యాల: పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 30 మంది విద్యార్థులకు గొల్లపల్లి గణేశ్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి సేవ భావం ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యప్రకాశ్, శ్రీనివాస్, విద్యాదేవి, సురేందర్, సంజీవరెడ్డి, సావిత్రి, రజిని, సునీత, రాజేశ్, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



ఇబ్రహీంపట్నంలో ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

జగిత్యాలరూరల్: క్రీడలతో మానసికోల్లాసానికి దోహదపడతాయని జగిత్యాల రూరల్ ఎంపీవో అన్నారు. బుధవారం పొలాస ప్రభుత్వ పాఠశాలలో జగిత్యాల రూరల్ మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీల్లో బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, పీడీలు, పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: స్పోర్ట్స్ కోటాలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించవచ్చని, విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని రాణించాలని తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో సలీం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు గెలుపోటములు సహజమన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లాపూర్: విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని మండల విద్యాధికారి కేతిరి దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం చిట్టాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించి మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో హెచ్‌ఎంలు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్: క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని మెట్‌పల్లి ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లుల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్జీఎఫ్ క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై మక్కువ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రశేఖర్,హెచ్‌ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్: సారంగాపూర్ మండల కేంద్రంలో బుధవారం ఎస్జీఎఫ్ క్రీడలను ఎస్సై గీత, ఎంఈవో కిశోర్ ప్రారంభించారు. బీర్‌పూర్‌లో రెండు రోజుల క్రితం ప్రారంభమైన క్రీడల్లో బాలబాలికలకు అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో సిరుప నాగభూషణం, క్రీడల చైర్మన్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సహస్ర లింగాల ఆలయంలో సంకష్టహర చతుర్థి వేడుకలు



జగిత్యాలరూరల్: మండలంలోని పొలాస సహస్ర లింగాల ఆలయంలో బుధవారం సంకష్టహర చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాగణపతికి పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు నలమాసు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితా ప్రదర్శన



రాయికల్‌లో జాబితా ప్రదర్శిస్తున్న అధికారులు

మెట్‌పల్లి రూరల్: ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తుది ఓటరు జాబితా సిద్ధమైందని ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డి అన్నారు.మెట్‌పల్లి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తుది ఓటర్ జాబితాను ప్రదర్శించి,నోటీస్ బోర్డు వద్ద జాబితాను అతికించారు. మెట్‌పల్లి మండలంలోని 23 గ్రామాల్లో మొత్తం 36 వేల 866 మంది ఓటర్లు ఉండగా,17,227 పురుషుల ఓట్లు, 19,638 మహిళల ఓట్లు,ఇతరుల ఓటు 1 ఉన్నాయని,75 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లుగా పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీ,జెడ్పీటీసీ పోలింగ్ స్టేషన్‌ల తుది ఓటర్ల జాబితాలను, మ్యాపింగ్‌లను ప్రదర్శించారు. మండలంలో 17 గ్రామాల్లో 31383 ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో ఎండీ సలీం తెలిపారు.

రాయికల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎన్నికల ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. ఎంపీటీసీ స్థానాల వారిగా ఓటర్ల జాబితా, పోలీస్‌స్టేషన్ల వివరాలు జాబితాను ప్రచురించినట్లు ఎంపీడీవో చిరంజీవి తెలిపారు.


మల్యాల: స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం సిద్ధం చేసిన తుది ఓటరు జాబితాను ఎంపీడీవో స్వాతి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించారు.

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల ఓటర్ల తుది జాబితాను మండల పరిషత్ కార్యాలయాల్లో బుధవారం అందుబాటులో ఉంచారు. కార్యక్రమాల్లో ఎంపీడీవోలు గంగాధర్, భీమేష్, పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో గురువారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటర్ల తుది జాబితా, జిల్లా కలెక్టర్ ఆమోదం పొందిన ప్రతులను కార్యాలయం నోటీస్ బోర్డుపై ప్రదర్శించామని ఎంపీడీవో స్వరూప రెడ్డి తెలిపారు.

పెగడపల్లి: మండలంలోని గ్రామాల్లో ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపు తరువాత తయారు చేసిన తుది జాబితాను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా 35869 మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

‘అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు’



మాట్లాడుతున్న నాయకులు

మేడిపల్లి: నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓర్వలేకే బీసీ నాయకుడు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు విమర్శలు చేస్తున్నారని భీమారం మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. చల్మెడకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ భీమారం, మేడిపల్లి మండలాలకు చేసిందేమీలేదన్నారు. కలిగోట సూరమ్మ, చందుర్తి–మోత్కురావుపేట పనులపై కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందన్నారు. కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండలాల అధ్యక్షులు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి, ఏనుగు రమేశ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, నాయకులు పాల్గొన్నారు.

దేశానికి వెన్నెముక యువత

- అడిషనల్ కలెక్టర్ లత, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంతాకుమారి



కాంతాకుమారి, అదనపు కలెక్టర్‌కు సన్మానం

గొల్లపల్లి: యువత దేశంలో 54 కోట్లకు పైగా ఉన్నారని, వారిని అన్ని రంగాల్లో నిష్ణాతులను చేసి సమాజాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అడిషనల్ కలెక్టర్ బీఎస్.లత, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సతీమణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంతాకుమారి అన్నారు. లీడ్‌ఇండియా, బీబీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ‘యూత్ ఓరియంటేషన్ ప్రోగ్రాం’ నిర్వహించారు. కార్యక్రమాన్ని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ కలిసి ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. యువతను ప్రేరేపించేందుకు లీడ్ ఇండియా శిక్షణ తరగతులు ఇవ్వడం అభినందనీయమన్నారు. యువత సెల్ మోజులో పడి సమయాన్ని వృథా చేస్తున్నారని, లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని సూచించారు. డీఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. లీడ్ ఇండియా సమన్వయకర్త తాడూరి శ్రీనివాసాచార్య మాట్లాడుతూ యువతను గొప్పగా తీర్చిదిద్దడానికి లీడ్ ఇండియా ముఖ్యపాత్ర వహిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఐఈవో నారాయణ, తహసీల్దార్ మహమ్మద్ జమీరుద్దీన్, ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి, ఎంపీఓ సురేశ్ రెడ్డి, లీడ్ ఇండియా కో–ఆర్డినేటర్ వంశీకృష్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఏనుగు మల్లయ్య, సుంకే రవి, లీడ్ ఇండియా శిక్షకులు యాట సురేందర్, పత్తెం శ్రీనివాస్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కుల బహిష్కరణ చేసిన 10 మందిపై కేసు

జగిత్యాలక్రైం: వినాయక పండుగకు చందా ఇవ్వలేదని జగిత్యాల రూరల్ మండలం కల్లెడకు చెందిన నాలుగు కుటుంబాలను వెలివేశారు. బాధితుడు గాలిపల్లి అంజి ఫిర్యాదు మేరకు 10 మందిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు. రాజేందర్, అశోక్, అంజయ్య, రాజయ్య, మహేశ్‌తోపాటు, మరో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

బెదిరించిన వ్యక్తిపై..

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం కల్లెడకు చెందిన గాలిపల్లి రాజేందర్‌ను చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు. గ్రామానికి చెందిన గాలిపల్లి అంజి అదే గ్రామానికి చెందిన రాజేందర్‌ను చంపుతానని రెండురోజుల క్రితం బెదిరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మెట్‌పల్లి రూరల్: పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మెట్‌పల్లి మండలం కోనరావుపేటలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయించుకోవాలని సూచించారు. ఇళ్లులేని ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తోందన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి,నాయకులు గంగారెడ్డి, సాయిరెడ్డి,భూమేశ్,గంగారెడ్డి,పరందామ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే సంక్షేమ పథకాల అమలు

మెట్‌పల్లి: పేదలను ఆదుకోవడానికే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని 19 మందికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, గడ్డం లింగారెడ్డి, పిప్పెర రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్‌కు 14 మంది జీపీవోలు

కథలాపూర్: మండలానికి 14 మంది గ్రామ పాలన అధికారులను కేటాయించారని తహసీల్దార్ వినోద్ తెలిపారు. బుధవారం 8 మంది విధుల్లో చేరారని, మిగతా వారు గురువారం విధుల్లో చేరే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కథలాపూర్: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మామిడిపెల్లి నరేశ్ ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబానికి చింతకుంటకు చెందిన ఎన్ఆర్ఐ భైర దేవ్‌యాదవ్ బుధవారం రూ. 10 వేలు, 50 కిలోల బియ్యం అందించారు.

సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

రాయికల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శ్రీసత్యసాయి సేవా సంస్థ తెలంగాణ వారి ఆధ్వర్యంలో బుధవారం 8,9,10 తరగతుల విద్యార్థులకు కృతజ్ఞత పరిపూర్ణ జీవనంకు మార్గం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజేందర్, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

మల్యాల: మండలంలోని తక్కళ్లపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి గ్రామాల్లో గురువారం ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగనుందని ఏఈ దయానంద్ తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడిగా భూమారెడ్డి

కొడిమ్యాల: విశ్రాంత ఉద్యోగుల మండల సంఘం అధ్యక్షుడిగా బుధవారం సభ్యులు గుడి పెల్లి భూమారెడ్డిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ఎన్నికల అధికారి బాలమురళీకృష్ణ తెలిపారు. కార్యదర్శిగా బండ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా1, సీహెచ్ వెంకటరెడ్డి, 2 ఉపేంద్ర దేవి, అసోసియేట్ ప్రెసిడెంట్ గా వడ్లకొండ బుచ్చి రాములు, కోశాధికారిగా పి. రవీందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి.నారాయణ, జాయింట్ సెక్రటరీగా అహ్మద్ అలీ, ప్రచార కార్యదర్శిగా డి. నరసయ్య, జిల్లా కౌన్సిలర్‌గా పైడిపల్లి సత్యనారాయణ రావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

రాయికల్: రాయికల్ పట్టణానికి చెందిన నటరాజ్ గత 15 రోజుల క్రితం బ్రెయిన్‌స్ట్రోక్‌తో మృతిచెందగా నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడం కోసం బుధవారం శివాజీ రైతు సంఘమిత్ర యూత్ సభ్యులు స్పందించి రూ.66,500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కుర్మ సుదర్శన్‌రెడ్డి, జిల్లాల సుధాకర్‌రెడ్డి, తురగ శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం ఆందోళన వద్దు

పెగడపల్లి: యూరియా కోసం రైతులు సంయమనం పాటించాలని త్వరలో మండలానికి సరిపడా యూరియా సరఫరా చేసేందుకు మంత్రి లక్ష్మణ్ కుమార్ చర్యలు తీసుకుంటున్నారని ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి బుధవారం మాట్లాడారు. మండలానికి 40 టన్నుల యూరియా సరఫరా చేశారని, రైతులకు యూరియా పంపిణీ చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులను రెచ్చగొడుతున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్లు విజయ భాస్కర్, లక్ష్మీరాజం, తిరుపతి, రమేశ్‌రెడ్డి, వినోద్ నాయక్, రాయమల్లు పాల్గొన్నారు.

గ్రామపాలన ఆఫీసర్ల నియామకం

రాయికల్: మండలంలోని గ్రామాలకు 15 మంది గ్రామ పాలన ఆఫీసర్లు నియమిస్తూ బుధవారం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అల్లీపూర్ – బందెల నరేశ్‌కుమార్, ఆలూరు –నేరెల్ల సుచిత్ర, మైతాపూర్– శ్రీనివాస్, రాయికల్–1 ఎం.జలేందర్, రాయికల్–2 తొగరి రాజేందర్, కిష్టంపేట– నీరటి అంజలి, భూపతిపూర్– బైరి సుధీర్‌కుమార్, బోర్నపల్లి –బత్తుల నర్సయ్య, ధర్మాజీపేట –జంపాల స్వప్న, ఇటిక్యాల–1 శ్యామ్, ఇటిక్యాల–2 అన్నపు– పద్మ, మూటపల్లి –బాల్క నరేశ్, రామాజీపేట –ధర నరేశ్, తాట్లవాయి –గౌతి లావణ్య నియమితులయ్యారు.

మండల రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక

వెల్గటూర్ : రజక సంఘం మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం వెల్గటూర్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడుగా మంచికట్ల శేఖర్, గౌరవ అధ్యక్షుడిగా పుట్టపాక తిరుపతి, ఉపాధ్యక్షులుగా పుట్టపాక రాజయ్య, నల్లూరి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కొదురుపాక అనిల్, కోశాధికారిగా మల్యాల కుమార్, కార్యదర్శిగా పొట్లచెర్ల అనిల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆదర్శ రైతు సంఘం నూతన కార్యవర్గం

మల్యాల: మండల కేంద్రంలోని ఆదర్శ రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షుడిగా జవ్వాజి లచ్చిరెడ్డి, అధ్యక్షుడిగా ముదాం శంకర్, ఉపాధ్యక్షుడిగా జక్కుల రాయమల్లు, కోశాధికారిగా సంగ శంకర్, సలహాదారులుగా సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా సంగ శ్రీనివాస్, ముదాం నారాయణ, సంగ మల్లేశం, కై లాసపు గంగయ్య, కై లాసపు భూమయ్య, దాది లక్ష్మీరాజంలను ఎన్నుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జగిత్యాలటౌన్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు అన్నారు. జిల్లాకేంద్రంలో బీజేపీ మహిళామోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. సేవాపక్షం ద్వారా ఈనెల 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి వార్డులో కేంద్ర ప్రభుత్వ పనులను ప్రజలకు వివరించాలని కోరారు. ఈనెల 18న ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటాలన్నారు. వడ్డెపల్లి శ్రీనివాస్, నలువాల తిరుపతి, కన్నం అంజయ్య, భూమి రమణ, గడ్డల లక్ష్మి, చెన్నాడి మధురిమ పాల్గొన్నారు.